చికిత్స పొందుతూ యువకుడి మృతి

ప్రశాంత్ (ఫైల్)

దహెగాం, అక్టోబర్ 5: మండల కేంద్రానికి చెందిన మోర్ల ప్రశాంత్(22)రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రశాంత్ ఈ నెల 2న పత్తి చేనుకు మందు కొట్టేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి పడిపోయాడు. సమీపంలో ఉన్న మోర్ల గణేశ్ గమనించి అక్కడికి చేరుకొని ప్రశాంత్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు వచ్చి వెంటనే 108 అంబులెన్స్‌లో దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి బెల్లంపల్లికి అనంతరం మంచిర్యాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆరోగ్యం పూర్తిగా విషమించి మృతి చెందగా మృతుడి తండ్రి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వృద్ధుడి ఆత్మ హత్య

కౌటాల, అక్టోబర్ 5: మండలంలోని కోయగూడ(కే) గ్రామానికి చెందిన గుర్లె పోచయ్య (75) పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ మధుకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పోచయ్య తాగుడుకు బానిసైనట్లు, తాగిన మైకంలో ఈ నెల 2న ఇంట్లో పురుగుల మందు తాగినట్లు, చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు సిర్పూర్ సామాజిక దవాఖానకు తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సలహా మేరకు మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుమారుడు కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఏఎస్ఐ దేవి సింగ్ పంచనామా చేసినట్లు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య పరామర్శించారు.

పేకాట స్థావరంపై దాడి

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 5 : పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. టౌన్ ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం టౌన్ సీఐ టీ శంకరయ్య ఆదేశాల మేరకు టౌన్ ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో కాగజ్‌నగర్‌లోని నౌగాం బస్తీలోని ఓ ఇంటిలో దాడులు చేశారు. బస్తీకి చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 13070 రూపాయలు నగదుతో పాటు 5 సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఓపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

తాండూర్, అక్టోబర్ 5 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని తాండూర్ సీఐ కే కుమారస్వామి, విద్యా భారతి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు సురభి ఆగమరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయ ఆవరణలోని మైదానంలో విద్యా భారతి బలగం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల క్రికెట్ టోర్నీ నిర్వహించారు. 1999 నుంచి 2012 వరకు విద్యా భారతి తెలుగు మీడియం పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన 13 బ్యాచ్‌లకు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించగా శనివారం అతిథులు మొదటి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూర్, మాదారం ఎస్ఐలు కిరణ్‌కుమార్, సౌజన్య, మాజీ ఎంపీటీసీలు సూరం రవీందర్ రెడ్డి, శంకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

నెన్నెల, అక్టోబర్ 5: ఎరువులను అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు విక్రయంచవద్దని, కొన్న వెంటనే రసీదులివ్వాలని డీలర్లకు ఏడీఏ సురేఖ సూచించారు. శనివారం నెన్నెల ఏడీఏ కార్యాలయంలో మండల ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. నందులపల్లిలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఏఈవోలు నిత్యం గ్రామాల వారీగా పంటలను పరిశీలిస్తూ రైతులకు సూచనలు చేయాలన్నారు. ఆమె వెంట ఏఈవోలు రాంచందర్, మౌనిక, సుప్రజ, రైతులు ఉన్నారు.

మందమర్రి రూరల్, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయితో కలిసి శనివారం తనిఖీ నిర్వహించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఊరు రామకృష్ణాపూర్‌లో పంటలను ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

చెరువు ప్రధాన కాలువ బుంగలను పూడ్చాలి

జన్నారం, అక్టోబర్ 5 : మండలం పొనకల్ పంచాయతీలోని ఊర చెరువు ప్రధాన కాలువకు అక్కడక్కడ పడిన బుంగలను వెంటనే పూడ్చివేయాలని ఆయకట్టు రైతులు శ్రీరాముల కొండయ్య, సాంబారి మల్లయ్య నీటిపారుదల శాఖ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు వినతిపత్రాన్ని అందించిన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతు 20 మంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 5: మంచిర్యాల మున్సిపాలిటీలోని 16వ వార్డు అశోక్‌కోర్డ్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను శనివారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5: విదేశీ పర్యటనను ముగించుకొని శనివారం రాష్ట్ర సచివాలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లి, అక్టోబర్ 5 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దూట శ్రీధర్ తెలిపారు. మందమర్రి పట్టణంలో ఈనెల 4న జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ స్థాయిలో జరిగిన పోటీల్లో ఇంటర్ ఎంపీసీ విద్యార్థి విశ్వతేజ్, అరవింద్ ఎంపికయ్యాడు. వీరిని ఆదిలాబాద్ జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, పీడీ అల్లూరి వామన్, పీఈటీలు శ్రీశైలం, ఉపాధ్యాయులు అభినందించారు.

అరుణక్కనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ సమావేశం

శ్రీరాంపూర్, అక్టోబర్ 5 : శ్రీరాంపూర్ ఏరియా ఉదయ్‌నగర్‌లో శనివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసులు కాలనీలోని ఇంటింటా తనిఖీలు చేశారు. అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కుస్తీ పోటీల్లో విద్యార్థినులకు కాంస్య పతకం

విద్యార్థులతో ఉపాధ్యాయుడు

తాండూర్, అక్టోబర్ 5 : ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ శనివారం వరకు మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ)పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి అచ్చలాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు కే శ్రీవల్లి మూడవ ప్లేస్ (కాంస్య పతకం), ఈ ఈశ్వరి మూడవ ప్లేస్ (కాంస్య పతకం) సాధించినట్లు హెచ్ఎం పీ ఉమాదేవి, పీడీ సాంబమూర్తి తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ అభినందించారు.

మండల స్థాయి క్రికెట్ పోటీలు

హాజీపూర్, అక్టోబర్ 5 : మండలంలోని వేంపల్లి గ్రామ శివారులో మండల స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. ప్రథమ విజేత జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ విజేత జట్టుకు రూ. 5 వేల బహుమతిని ఇవ్వనున్నట్లు నిర్వాహకులు, నాయకులు తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు ఎప్పుడు చేస్తారు ?

కోటపల్లి, అక్టోబర్ 5 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు ధ్వంసం కాగా మరమ్మతులు చేయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని బీజేపీ కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, ఉపాధ్యక్షుడు పెద్దింటి పున్నంచంద్, మండల ఇన్‌చార్జి కౌశెట్టి నాగేశ్వర్‌రావ్ అన్నారు. కోటపల్లి మండలం పిన్నారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోటపల్లి నుంచి పారుపల్లి, పారుపల్లి నుంచి ఎదుల్లబంధం, మల్లంపేట నుంచి నక్కలపల్లి, నాగంపేట నుంచి బొప్పారం వరకు రోడ్లు వర్షాలకు చెండిపోగా పట్టించుకునే నాథుడు కరువు అయ్యాడని అన్నారు. ఆలుగామ గ్రామంలో శనివారం పశువుల కాపరికి పిట్స్ రాగా కోటపల్లి నుంచి 45 నిముషాల్లో వెళ్లాల్సిన 108 అంబులెన్స్ గుంతలమయమైన దారిలో గంటన్నరకు వెళ్లిందన్నారు. జనగామ రూట్‌లో ఆర్టీసీ సేవలు నిలిచిపోయి ఆరు నెలలు అయినా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లు కోతకు గురైనప్పుడు మరమ్మతు చేపడుతామని ఎమ్మెల్యే గడ్డం వివేక్ చెప్పినా ఫలితం లేకపోయిందన్నారు.

చోరీ కేసులో ముగ్గురు మహిళల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5: దొంగతనం కేసులో ముగ్గురు మహిళలను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 30న మంచిర్యాలలోని శ్రీవైష్ణవి జువెల్లర్స్‌లో ముగ్గురు గుర్తు తెలియని మహిళలు వచ్చి సిల్వర్ పట్టీలను కొంటున్నట్లు నటించి షాపులో నుంచి దాదాపు పది జతల సిల్వర్ పట్టీలు 500 గ్రాములు విలువైన రూ.45 వేలు దొంగిలించారని షాపు నిర్వాహకులు మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా, ముగులపల్లి మండలం ఇస్పేట్ గ్రామానికి చెందిన మహిళలుగా గుర్తించారు. మాసు అన్నపూర్ణ, గుడిపాక రాధ, శనిగారం పూలమ్మను క్రైం విభాగం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు. వారి నుంచి నగలను రీకవరి చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. గతంలో ఈ ముగ్గురు మహిళలు వరంగల్, మట్టెవాడ, బెల్లంపల్లిలో దొంగతనాల కేసులో పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు. ఏదైనా షాపులోకి గుర్తు తెలియని మహిళలు వస్తే నిర్వాహకులు జాగ్రత్తపడాలని సూచించారు.

జన్నారంలో ఎఆర్ఎస్ కళాశాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆసిఫాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న డీఎఫ్‌వో సతీమణి, ఫారెస్ట్ సిబ్బంది

బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో..

మందమర్రి జీఎం కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో..అనే పాటలు పాడుతూ ఆడబిడ్డలు బతుకమ్మ సంబురాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నారు.

బెజ్జూర్, అక్టోబర్ 5 : మండలంలోని ఊట్సారంగపల్లి రైతు వేదికలో శనివారం మండల అంగన్‌వాడీ ఉద్యోగినుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ కరుణ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కాసిపేట, అక్టోబర్ 5 : కాసిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ శంకర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మందమర్రి, అక్టోబర్ 5: సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిర్వహించారు. ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడారు. ఉత్తమ బతుకమ్మలకు ఏరియా జీఎం దేవేందర్, సేవా సమితి అధ్యక్షురాలు జీ స్వరూపారాణి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ ఇన్‌చార్జి కార్యదర్శి కంది శ్రీనివాస్, పీఎం శ్యాంసుందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 5 :జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ఆసిఫాబాద్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు యోగేశ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అటవీశాఖ అధికారి సతీమణి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకొని అభినందించారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారినులు సరోజారాణి, ఝాన్సీ లక్ష్మి, సంగం జాయింట్ సెక్రటరీ స్వప్న, సిబ్బంది వనిత, శ్రీలేఖ పాల్గొన్నారు.

జన్నారం, అక్టోబర్ 5 : జన్నారం మండల కేంద్రంలో ఏఆర్ఎస్ డిగ్రీకళాశాలలో శనివారం ముదస్తు సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రిన్సిపాల్ ముత్యం సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలతో తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు వెళ్లి బతుకమ్మ ఆడారు.

బెజ్జూర్ : అంగన్‌వాడీలతో బతుకమ్మ ఆడుతున్న సీడీపీవో విజయలక్ష్మి

కాసిపేట : బతుకమ్మలతో జూనియర్ కళాశాల విద్యార్థులు

'ఉపాధి'లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

- డీఆర్డీవో దత్తారావు
- రూ 4.20లక్షల రికవరీకి ఆదేశం

నివేదికలు చదివి వినిపిస్తున్న తనిఖీ బృందాలు

దహెగాం, అక్టోబర్ 5: కూలీలకు ఉపాధి కల్పించి వలసలను నివారించాలని ఉన్నత లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని డీఆర్డీవో దత్తారావు అన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో మండలంలో చేపట్టిన రూ 9.43 కోట్ల పనులపై వారం రోజులుగా గ్రామాల్లో సామాజిక తనిఖీలు చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని రైతుల వేదికలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించగా సామాజిక తనిఖీ బృందాల సభ్యులు నివేదికలు చదివి వినిపించారు. ఉపాధి పనులకు చేయని వారికి కూలి డబ్బులు చెల్లించినట్లు, రికార్డుల సరిగ్గాలేవని, ఉపాధిహామీలు నాటిన మొక్కలు చనిపోయాయని తెలిపారు. పనుల్లో అవకతవకలకు పాల్పడిన 18 మందికి షోకాజ్ నోటీసులివ్వడంతోపాటు కాజేసిన రూ.4.20 లక్షలను రీకవరీకి ఆదేశించడంతో పాటు రూ.45 వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణమూర్తి, ఎస్ఆర్పీ ప్రదీప్, అంబుడ్స్‌మెన్ సాయిశ్రీ, క్యూసీ రమేశ్, ఏపీవో కల్పన, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా బుచ్చన్న

నస్పూర్, అక్టోబర్ 5 : మంచిర్యాల ఆదర్శ పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా ముత్యం బుచ్చన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఉపాధ్యాయులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

సజావుగా ఓపెన్ పరీక్షలు

నస్పూర్, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలో ఓపెన్ పరీక్షలు శనివారం కొనసాగాయి. ఇంటర్‌లో మొత్తం 243 మంది విద్యార్థులకు 191 మంది హాజరు కాగా, పదవ తరగతిలో 200 మంది విద్యార్థులకు 163 మంది హాజరైనట్లు డీఈవో యాదయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ దామోదర్ సందర్శించారు.

ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

నస్పూర్, అక్టోబర్ 5 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ పూర్తి చేయాలనుకున్న అభ్యర్థులు ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని లేదా 7382929719లో సంప్రదించాలన్నారు.

ఫ్యామిలీ కార్డు పైలెట్ సర్వే నివేదిక స్పష్టంగా ఉండాలి

- ప్రత్యేక అధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కే ఇలంబర్తి

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఇలంబర్తి

ఆసిఫాబాద్ టౌన్,అక్టోబర్ 5:ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే నివేదిక స్పష్టంగా రూపొందించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రత్యేక అధికారి, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా ఆర్డీవో లోకేశ్‌రావుతో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే నిర్వహణపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బృందాల సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు సర్వే నివేదిక ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా ఉండాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో సందేహాలు, పొరపాట్లు ఏమైనా ఉంటే నివృత్తి చేసుకొని స్పష్టమైన నివేదిక రూపొందించాలని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ఈ నెల 9న వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సర్వే ప్రక్రియలో ఆధార్ అనుసంధానం, పుట్టిన తేదీ వివరాలు తెలియకపోవడం, ఆఫ్ లైన్ లో ఫోటోలు తీసుకోవడంలో ఇబ్బందులు ఉండడం, సర్వే సమర్థవంతంగా నిర్వహించడానికి అప్లికేషన్ రూపంలో ఉంటే బావుంటుందని పలు అంశాలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకురాగా, ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అంశాలను, ఫీడ్ బ్యాక్ వివరాలను క్రోడీకరించి తనకు అందించినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులున్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు, అన్నదానాలు

చండీ హోమం నిర్వహిస్తున్న కమాండెంట్ దంపతులు, సిబ్బంది

హాజీపూర్, అక్టోబర్ 5 : మండలంలోని గుడిపేటలో ఉన్న 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో దేవీ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శనివారం బెటాలియన్ కమాండెంట్ వెంకట్రాములు దంపతులు చండీయాగం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్‌లోని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

రెబ్బెన, అక్టోబర్ 5: రెబ్బెన మండలంలో ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవి(శాకంబరిదేవి) అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చినట్లు ఆలయ అర్చకుడు దేవర వినోద్‌స్వామి తెలిపారు. గోలేటి సీహెచ్పీ, కైర్‌గూడ ఓసీపీ, బీపీఏఓసీపీటూ లలో పాటు గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కోటపల్లి, అక్టోబర్ 5 : కోటపల్లి మండలంలో దుర్గామాత విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దుర్గామాత మాలలు ధరించి పూజలు చేశారు.

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 5: జిల్లా కేంద్రంలోని బాపునగర్ శారద గణేశ్ మండలి వద్ద నిర్వాహకులు శనివారం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, మాజీ ఎంపీపీ బాలేశ్‌గౌడ్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శనివారం వారసంత కావడంతో పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రైతు అధ్యక్షుడు మారుతి పటేల్, ఇతర నాయకులు నిర్వాహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుమ్రం భీం వర్ధంతికి ఏర్పాట్లు

కెరమెరి, అక్టోబర్ 5: కుమ్రం భీం వర్ధంతిని పురస్కరించుకొని రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను కూలీలతో తొలగింపు పనులను అధికారులు చేపట్టారు. శనివారం హట్టి నుంచి జోడేఘాట్ వరకు రోడ్డుకు ఇరువైపులా పనులు చేపట్టారు. ఈ నెల 17న జోడేఘాట్‌లో నిర్వహించే భీం వర్ధంతికి సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

గజ్జల లావణ్య కు సన్మానం

గజ్జల లావణ్య ను సన్మానిస్తున్న గ్రామస్తులు

రెబ్బెన, అక్టోబర్ 5: రెబ్బెన మండలం నారాయణపూర్‌లో ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన గజ్జల లావణ్య శనివారం గ్రామస్తులు సన్మానించినట్లు ఏఎంసీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లె రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మదాసు రవీందర్, సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ముద్దం శంకర్, మాజీ వార్డు సభ్యుడు దుర్గం రవీందర్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గజ్జల సుదర్శన్, విష్ణోశ్, అశోక్, శ్రీనివాస్, వెంకటేశం, శ్రావణ్‌కుమార్, తదితరులున్నారు.

రాణి దుర్గావతికి ఘన నివాళి

బెజ్జూర్, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో శనివారం ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో వీరన